## అరిగె రామారావు



# బస్తీబ్రతుకు

తెల్లవారురుఝాము మూడుగంటలవుతూంది. అదే పల్లెటూరయితే 'కొక్కొరోకో' అని తొలికోడి కూసేది. కాని, ఇది విజయవాడ అయిపోయింది; సైరన్ కూతలు, రైలు కూతలు, కారుకూతలూ తప్ప కోడికూతలు వినిపించని నాగరీక నగరం! అయినా, రావులమ్మకు తన మామూలు అలవాటు ప్రకారం మూడుగంటలకే మెలకువ వచ్చింది. నులకమంచం లోంచి లేచి కూర్చుంది.

తొలికోడికూతతో నిద్ర లేవటం ఆమెకీనాటి అలవాటు కాదు. గత అరవై — అరవై అయిదేళ్ళ నుంచి వస్తోంది?

చిన్నగా దగ్గుతూ, సకిలిస్తూ మెల్లగా దిండు క్రింద వున్న చిన్న గుడ్డ మూట తీసింది. ఆ మూట్లోంచి చుట్టా, అగ్గిపెట్టా బయటికి తీసింది. చుట్టవెలిగించి గుప్పగుప్పున పొగ వదులుతూ కూర్చుంది...

"ఓరి ఏసూ. ఎడ్లకు మేతేశావంటరా! ఎడ్లు తాగటానికి గాబులో నీళ్ళున్నాయో లేవో సూశ్రాడా సచ్చినోడా? నీళ్ళులేకపోతే రెండుకడవలు తీసికొచ్చి పొయ్యిరా నీ జిమ్మడా!!!" అని అంది...

మళ్ళీ అంతలోకే రావులమ్మకు అది వాళ్ళూరు ఈదర కాదని, విజయవాడనీ గుర్తుకువచ్చింది.

క్రితం రోజు మధ్యాహ్నమే ఆమె తన కొడుకు సంసారంతోపాటు ఈదర వదిలేసి విజయవాడకు వచ్చేసింది — అది గుర్తుకు వచ్చి బరువుగా నిట్టూర్చింది...

"అయ్యో నా మతిమండా? ఇంకా ఎడ్లు ఏడున్నాయి! ఎడ్లూ పెద్దేరూ? బండెద్దులమ్ముకుని ఈ ముదనష్టపు బస్తీకొత్తే..." అని గొణుక్కుంది.

గుప్పగుప్పున చుట్ట పొగ వదులుతూ రెండుక్షణాలు మౌనంగా వూరుకుంది. మళ్ళీ గొణగసాగింది...

"ఈ బత్తీలో లారీ కొంటాడంట. ఏపారం సేత్తాడంట? తాతతండ్రులు నాటి భూమాతను అమ్మొద్దురా అయ్యా కాంతయ్యా అని, చేతులూ గడ్డం పట్టుకుని బతిమాలితే ఈడిన్నాడా? వున్న ఆరెకరాల్లో నాల్గెకరాలు ఆకరనపోడి దెవశాన కొట్టాడు. ఎప్పడీళ్ళు పొలం పుట్రా అమ్ముకుంటారా, ఎప్పుడు సవగ్గా కొట్టేద్దామా అని కాసుక్కూర్చున్నాడు ఆకరనపు సచ్చినోడు — ఆడింట్లో జిల్లేళ్ళు మొలవా?" అని పుటుకు పుటుకుమని మెటికలు విరిచింది.

రావులమ్మకు కాంతయ్య ఒక్కడే కొడుకు. ఆడపిల్లలు లేరు. కాంతయ్య సిటీలో లారీ కొని వ్యాపారం చేద్దామని పొలం అమ్ముకుని పల్లెటూరు నించి సంసారంతో పాటు విజయవాడకు తర్లి వచ్చేశాడు. క్రితం రోజే ఆ యింటిలో అద్దెకు దిగాడు.

రావులమ్మకు కొడుకు పొలం అమ్మటం, వున్న వూరు వదిలిపెట్టి ఈ బస్తీకి రావటం సుతరాం యిష్టం లేదు. పొలం అమ్మొద్దని నెత్తీనోరూ కొట్టుకుంది. కొడుకు ముసలితల్లి మాటలను ఖాతరు చెయ్యలేదు. కోడలు కూడా కొడుక్కే వత్తాసు పలికింది. "ఇక బతికినంతకాలం ఈ ముదనష్టపు పల్లెటూర్లో మట్టీపేడా పిసుక్కుంటూ కూసోవాలా? ఎవరు సూసినా ఇట్టా టౌనుకెళ్ళి అట్టా ఏలకేలు సంపాదించుకొత్తున్నారు? మా ఎంట రాటం నీ కిష్టం లేకపోతే ఈడే వుండు?" అని తన మీదే లేచింది.

"నీ సంసారం నీకే పట్టనప్పుడు నాకేంటి?" అని కొడుకూ కోడలి వెంట బస్తీకి బయలుదేరింది. అంతకంటే రావులమ్మకు వేరే మార్గం లేకపోయింది.

రావులమ్మ దీర్ఘంగా నిట్టూర్చి మళ్ళీ గొణగసాగింది...

"ఇంకా ఆ మావిడితోట కూడా అమ్ముతానన్నాడు. కంఠంలో పేనం వుండగా అమ్మటానికి వీల్లేదని అడ్డుపడ్డా! లేకపోతే అదీ పొయ్యేది! ముసలయ్య సేతుల మీద పెంచిన తోటది — దాన్నమ్ముతే నేను వూరుకుంటానా!" గట్టిగా మూల్గింది.

చుట్ట పీలుస్తూ, మధ్య మధ్యలో తుపుకు తుపుకుమని వూస్తూ ఆ చీకట్లో నిశ్శబ్దంగా కూర్చుంది.

కొడుకు కోడలూ పిల్లలూ — అంతా తలుపేసుకొని లోపల పడుకున్నారు. రావులమ్మ ఒక్కర్తే బయట వరండాలో నులకమంచం వేసుకుని పడుకొన్నది.

"ఒసేవ్ కనకం? దూడ కుడిసిపోతూందట్టుంది సూడవే? ఇంకా పడుకున్నావా? పాలసెంబు తీసికొచ్చి పాలు తియ్యి?" అని కేకపెట్టింది.

ఆ కేకకు లోపల పడుకున్న కోడలికి మెలకు... చ్చినట్లుంది.

"ఏంటీ వూరికే గొణుగుతున్నావు! పాలసె... అంటున్నావు ఇంకా ఆ ఈదర్లోనే వున్నావు అనుకుంటు న్నావా? బంగారంలాంటి నిద్దర సెడగొట్టావు పడుకో పడుకో?" అని అరిచింది.

రావులమ్మ, "నా మతి మండా?" అని గొణుక్కుంది. పైకి మాత్రం—

"తెలుసులేవమ్మా ఈ ముదనష్టపు బత్తీ కొచ్చామని?... ఇంక పాలూ — పాడీ ఎత్తుబారం! పాడిగేదల్నీ, తిండిపెట్టే భూదేయిని అమ్ముకొని, శనేశరం నెత్తిమీద కూసుండబట్టే ఈ టవునుకొచ్చాం! అయ్యో, రామయ్యతండ్రీ ఎంత పన్జేశావురా!" అని మళ్ళీ నిట్టూర్చింది....

—రావులమ్మ గొణుగుళ్ళతో, నిట్టూర్పుళ్ళతో ఎలాగో తెల్లవారింది. దైనందిక కార్యక్రమం మొదలయింది...

రావులమ్మ కోడలు కనకమ్మ లేచి బయటికి వచ్చింది. వాకిలి చిమ్మింది.

"కళ్ళాపు చల్లుదామంటె ఇంత పేడకడి కూడా లేదే!" అంటూ వుత్తనీళ్ళే చల్లింది.

"నీ వెయ్యి పేడకడి!! ఎగరేసుకుంటూ బత్తీకొచ్చావుగా" కోపంగా అంది రావులమ్మ.

కనకమ్మ అత్త వంక తుస్కారంగా చూచి, చెంబూ, చీపిరీ తీసుకుని విసురుగా లోపలికెళ్ళిపోయింది.

పిల్లల్ని తిట్టుతూ లేపింది.

పిల్లలిద్దరూ కళ్ళు నులుముకుంటూ బయటికి వచ్చి, నాయనమ్మ ప్రక్కలో చేరారు.

పెద్దవాడికి తొమ్మిదేళ్ళుంటాయి. వాడి పేరు నారాయణ. వాడి చెల్లెలు ఆరేళ్ళది. పేరు సీత. ఈదర్లో వీధి బళ్ళో మూడోక్లాసూ, ఒకటో క్లాసు చదువుతున్నారు.

నారాయణ, "నాయనమ్మా? మనం ఇంకా ఈదర్లోనే వున్నం అనుకుంటున్నావా తెల్లారగట్టే 'ఏసుగా' ... కేకలు పెట్టుతున్నావు!" అన్నాడు.

సీత నవ్వుతూ "ఇది మన ఈదర కాదు, బెజవాడా?" అంది నాయనమ్మ వళ్ళో దూరుతూ.

రావులమ్మ, "బెజాడా— గోడగడ్డలూ!" అంది నిరసనగా.

ఆ యింటి గేటులోపల వున్న పంపు దగ్గర కనకమ్మ నీళ్ళు పట్టుతూంది. చీరను మోకాళ్ళ పైవరకు ఎగగట్టి, రెండు చేతులతో రెండు నిండు బిందెల నీళ్ళు మోసుకెళ్ళుతూంది

ప్రక్క పోర్షన్‌లో అద్దెకుంటున్న మాలతీ, కనకమ్మ అలా నీళ్ళు మోసుకెళ్ళటం తన భర్త మూర్తికి చూపించి నవ్వింది. మూర్తి ఆర్టీసీ ఆఫీసులో యూడీసీగా చేస్తున్నాడు.

**పేడకదులు ప్రోగుచేసినందుకు కోడలూ, కొడుకు తనమీద ఎందుకంత మండిపడుతున్నారో పాపం ఆమెకు అర్థంకాలేదు. పొలానికెళ్ళి గడ్డికోసి యింటికి గడ్డిమోపులు మోసుకొచ్చిన కోడలు ఎందుకిలా తయారయిందో**



"అబ్బ, మనిషెంత మోటుగా వుందో?" అంది మొగం చిట్లిస్తూ.

"పల్లెటూళ్ళో కాయకష్టం చేసినావిడ మరింకెలా వుంటుంది? నీవయితే గుంటూరు ఏ.సి. కాలేజీలో బియ్యే వెలగపెట్టావు కాబట్టి నైస్‌గా, నాజూగ్గా వున్నావు" అన్నాడు.

—మరి కాసేపటికి రోజూ ఆ వాడకట్టుల్లో కూరలమ్మే అమ్మి నెత్తిన కూరగాయల తట్ట పెట్టుకుని వచ్చింది.

లూజుగా వేసుకున్న జడలో మల్లెపూలు పెట్టుకొని, సిల్కు చీర కట్టుకుని కూరగాయలు అమ్మటానికి వచ్చిన కూరలమ్మిని చూచి రావులమ్మ దవడలు నొక్కుకుంది. పిల్లలు నోళ్ళువగించి చూస్తోన్నారు.

"వంకాయలు కిలోనాల్గు రూపాయలు" అన్న మాట చెవినపడగానే రావులమ్మ, "ఇక రోజూ ఇన్నేసి డబ్బులు పోసి కూరలు కొనవల్సిందేనా!", అని గుండెలు బాదుకుంది.

మళ్ళీ "మన పాముల దొడ్లో కూరలన్నీ ఎవరు కోసుకుపోతున్నారో, ఎవళ్ళు ఆళ్ళ పొట్టలు పగలకొటుక్కుంటున్నారో!" అని వాపోయింది....

* * *

కనకమ్మ వాళ్ళ మేనత్త చిన్న కూతురు వనజ వాళ్ళు కూడ విజయవాడలోనే చాల కాలంగా వుంటున్నారు. వనజ భర్త బీసెంట్ రోడ్డులో ఫ్యాన్సీస్టోరు పెట్టి బాగానే ఆర్జిస్తోన్నాడు. వాళ్ళు నగరవాసుల క్రింద లెఖే?

వనజ తరచూ వీళ్ళింటికి వస్తూ పోతుంది. ఆ వనజను చూచి కనకమ్మ కూడ మెల్లమెల్లగా నేటికాలానికి కావల్సిన బస్తీ నాగరీక పద్ధతులూ, అలవాట్లూ నేర్చుకోసాగింది.

వనజ సలహాను పాటించి ముందుగా పిల్లలను ఒక కాన్వెంట్‌లో జేర్పించింది. ఫీజులకూ, పుస్తకాలకూ, బట్టలూ, బూట్లకూ మొత్తం అయిదొందలు దాకా అయింది.

ఇక రోజంతా పాపం రావులమ్మ లబలబలాడిపోయింది.

"ఈ పిల్లగుంటల సదువులకు అయిదొందల రూపాయిలా! మానూళ్ళో అయితే దమ్మిడీ కర్చులేకుండా బడికిపోయేవాళ్ళు? కాకపోయినా మన్ది రయితుల కుటుంబం. మనకీ సదువులూ సట్టుబండలూ దేనికంట?" అని గింజుకుంది.

ఆమె 'గింజులాట' అరణ్యఘోషే అయింది?

రావులమ్మ చేతిలో ఎప్పుడూ ఒక కర్ర వుంటుంది. నడిచేటప్పుడు పోటెయ్యడానికి., కూర్చున్నప్పుడు కుక్కల్నీ, పిల్లల్నీ అదలించటానికి ఆ కర్రను వుపయోగిస్తుంది.

ఆ కర్ర చేత్తో పట్టుకుని ఆమె పాత తరానికి ప్రతినిధిలాగా, 'పాత' ను సంరక్షించే వీరవనితలాగా ఎప్పుడూ ఆ ముందు వరండాలో, ఆ కుక్కి మంచంలో కాపలా కూర్చుంటున్నా 'టక్కరి' నాగరికత ఆ ముసల్దాన్ని ఏమార్చి, ఆమెను దాటుకొని ఆ యింటిలోపలికి జొరబడుతూనే వుంది?... కాలక్షేపానికి క్రొత్త రేడియో, గాలి కోసం ఫంకా, కూర్చోవడానికి కుర్చీలు స్టీలు సామాన్లూ, కట్టుకోటానికి ఖరీదైన చీరలూ, ఇవన్నీ దాచుకోటానికి స్టీలు అలమారా, పడుకోటానికి పరుపులూ, గుమ్మాలకూ కిటికీలకూ తెరలూ — ఇలా ఎన్నో ఒకదాని తర్వాత ఒకటి తను చూస్తుండగానే ఆ యింటిలోకి ప్రవేశించాయి.

ఇలా వాటికీ వీటికీ కోడలు అనవసరపు ఖర్చులు పెట్టి తూంటే చూస్తూ వూరుకుండలేకపోయేది. కోడలు మీద కేకలు వేసేది.

కోడలు కూడ వూరుకునేది కాదు.

"మేం బాగుపడడం, సుబ్బరంగా వుండటం నీకు గిట్టదు? అందుకే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నావు?" అనేది.

అప్పుడు కొడుకు దగ్గర మొత్తుకునేది.

"నీ పెళ్ళానికి నీ వన్నా సెప్పరా కాంతయ్యా? ఈ డాబులూ, దర్జాలూ మన కెందుకురా?" అనేది.

"దానేడుపు దాన్నేడవనీయవే? మద్దెలో నీకెందుకు?" అనేవాడు కొడుకు.

"తరతరాలుగా వస్తోన్న నేలతల్లిని అమ్ముకుని పండుగు సేనుకుంటున్నారు? ఒరేయ్ కాంతయ్యా, నేను సెప్పతున్నా ఇది మన మంచికి రాలేదురా?" అని గిలగిల్లాడిపోయేది.

కాటికి కాలుచాచుకున్న ఆ ముసల్దాని మాటలు ఎవరు పట్టించుకుంటారు? జరిగేవి జరుగుతుండేవి??

ఇంటి పన్జేయడానికి నెలకు నలభై రూపాయలు జీతానికి పనిమనిషిని పెట్టినప్పుడు మాత్రం రావులమ్మ ఇక వుండబట్టలేకపోయింది. ఇకా రోజంతా తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టుతూనే వుంది; కొడుకునూ, కోడల్నీ శాపనార్థాలు పెట్టుతూనే వుంది.

"వళ్ళు బలిసిన పన్లు కాకపోతే చేరడంత వాకిలి లేదు. అది చిమ్ముకోలేదా! తిన్న కంచాలు కడుక్కోలేరా! వీటి కొక పనిమనిషా! దానికి నలభై రూపాయలు జీతమా! ప్రతి పూటా గిన్నెడు అన్నం పెట్టి, కాఫీలూ టీలూ పొయ్యాలా! మనింటో పని మనం సేసుకుంటానికి నీకు నామోషి వచ్చిందా! మరీ ఇంత రాణీవాసమా! నీవు రైతు యింట పుట్టినదానివేనా?" అని తిట్టిపోసింది.

దాన్తో యింట్లో పెద్ద గొడవ జరిగింది.

కనకమ్మ కూడా అత్త మీద విరుచుకుపడింది.

"నీ పెత్తనం ఏంటి బోడి పెత్తనం! ఇంటో పనిమనిషిని పెట్టుక్కోటానికి కూడ నీ పరిమీషను తీసుకోవాలా! నాకా మాతరం 'ఇది' లేదా!" అంది.

ముసలమ్మ వూర్కోలేదు. ఇంకేదో అంది. మాటకు మాట పెరిగింది. పెద్ద గొడవ అయింది.

రాత్రి కొడుకు యింటికి వచ్చాక కొడుకుతో చెప్పింది. కొడుకూ తననే తిట్టాడు. పెళ్ళాన్ని సమర్థించా డు.

"నీ యమ్మ నీవు పెతిదానికీ నేనే వున్నానంటావు, పెట్టిందేదో తిని రామా కృష్ణా అంటూ కూర్చోక పెతిదానికీ కలిపించుకుంటావు.. వూరు మారింది; వూర్తో పాటే పద్దతులు కూడ మార్చుకోవాలే?" అన్నాడు.

ఈ 'పోకడలు' పద్దతులు సూత్తూ నేనూర్కోలేన్రా కాంతయ్యా? కావాలంటె ఆ వాకిలేదో నేనే సిమ్ముతా? ఆ పనిమనిషిని మానిపించండ్రా?" అంది.

"ఆ సిమ్ముతావు? కళ్ళు కనిపించక ఏ దెబ్బో తగిలించుకుంటే నీకు సెయ్యలేక నేన్సావాలి?" అంది కోడలు.


రావులమ్మ ఏడుస్తూ "నేనీ ముదనష్టపువాళ్ళో వుండలేను. నన్ను మనూరు పంపించేయ్యండిరా?" అని ప్రాధేయపడింది.

పాపం, రావులమ్మ మాటలను ఎవరూ ఖాతరు చెయ్యలేదు. ఆమె అభ్యంతరాలూ, అభ్యర్థనలూ అరణ్యఘోషే అయ్యాయి?

— నాల్గురోజులు తర్వాత మరో గొడవ జరిగింది. శుక్రవారం రోజున యింటి ముందు కళ్ళాపి చల్లటానికి పనిమనిషి అర్థరూపాయి తీసికెళ్ళి పేడ కొనుక్కువచ్చింది.

"ఈ ముదనష్టపువాళ్ళో గేదె పేడ కూడ కొనుక్కోవాలా?" అని దవడలు నొక్కుకుంది. "వున్న వూరు వదలి పోవద్దురా అంటే నా మాట సెవినేసుకున్నారా? ఇక్కడ పేడా కొనుక్కోవాలి; పిడకలూ కొనుక్కోవాలీ? అంతా వుప్పదల?" అంది.

ఆ మధ్యాహ్నం అన్నం తిన్నాక రావులమ్మ కర్ర పోటేసుకుంటూ బయటికి వెళ్ళింది. నాల్గు బజార్లూ తిరిగి రెండు పేడకదులు తీసికొచ్చి గేటు ప్రక్కన



సంతకం

"ఏరాబాబి. ఈ లీవ్ లెటర్ మీదవున్న సంతకం మీ నాన్నదేనవి నమ్మమంటావా!"
అనుమానంగాఅడిగింది టీచర్.

"ఒట్టు టీచర్. మా నాన్నదే. కావాలంటే ట్రేస్ తీసిన అసలు సంతకం చూపించమంటారా" చేతులు కట్టుకుని చెప్పాడు బాబి.

—ఆర్.దమయంతి

(సికింద్రాబాద్)

వేసింది.

అది చూచి కనకమ్మ గయ్ గయ్ మని లేచింది. సరిగ్గా అప్పుడే వనజ కూడా యింట్లో వుంది. కనకమ్మకు తల కొట్టేసినట్లయింది — "మాకు తలవంపులు తీసుకొస్తున్నావు?" అని అత్త మీద కాలు దువ్వింది. ఆ రాత్రి భర్త యింటికి వచ్చాక. "మీ అమ్మ రోడ్లెంట తిరిగి పేడకళ్ళు పోగేత్తుంది!" అని చెప్పింది.

కాంతయ్య క్కూడా అవమానం అనిపించింది. "ఇదేవన్నా మన ఊదర అనుకుంటున్నావంటే? నీ అమ్మ నీవు నా పోజిషన్ కూడా సూడకుండా ఇట్టాంటి పన్లు సేత్తున్నావు" అని తల్లి మీద కేకవేశాడు.

బెజవాడకు వచ్చాక కాంతయ్య కూడ 'పోజిషన్' మార్చేశాడు. నీరుకావి ముతక పంచలు కట్టటం మానేసి సన్నటి గ్లాస్కో పంచెలూ, టెర్లిన్ షర్టులూ కట్టు తున్నాడు. చేతికి వాచీ, కాళ్లకు బాటా చెప్పులూ, జేబులో సిగిరెట్లు పెట్టా వచ్చాయి.

ఆ రాత్రంతా రావులమ్మకు నిద్ర పట్టలేదు. రెండ పేడకడులు ప్రోగుజేసినందుకు కోడలు, కొడుకూ త మీద ఎందుకింత మండిపడిపోతున్నారో పాపం ఆమెకు అర్థం కాలేదు. పొలానికెళ్ళి గడ్డికోసి యింటికి గడ్డిమోపులు మోసుకొచ్చిన కోడలు ఎందుకిలా తయారయిందో ఆమెకు అంతుపట్టలేదు. పేడ ప్రోగుచేసుకొచ్చి, పిసికి, పిడకలు చేసిన కోడలుకు తను చేసింది 'తలవంపుల పని' ఎలా అయిందో రావులమ్మకు అర్థం కాలేదు! బండితోలి, పొలం దున్నీ, కాయకష్టం చేసిన కొడుకు కూడా ఎందుకిలా మాట్లాడుతున్నాడోపాపం ఆమెకు అంతుపట్టలేదు....

ప్రమాదం





## గుడికి?

"నువ్వు నాస్తికుడివి కదా! మరి నిన్న గుడి కెందుకెళ్ళావ్?" .అడిగాడు సన్యాసిరావుని కుమార్.

"ఆ ... చెప్పులు తెగిపోతేను ..." అన్నాడు సన్యాసిరావు.

—ఎస్.డి.మహబూబ్ బాషా
(కొవ్వూరు)

—మరోరోజు మరో గొడవ?

ఆ రోజు కనకమ్మ వనజతో కలసి మ్యాట్నీ సిన్మాకెళ్ళింది. చీకటిపడ్డా యింటకి తిరిగి రాలేదు. పిల్లలు ఆటలు ఆడుకోవటానికి ఎక్కడకో పోయారు. రావులమ్మ ఒక్కర్తీ వరండాలో కూర్చుంది. ఆ రోజు పనిమనిషి కూడా రాలేదు. సందవాకిలి వూడ్చి నీళ్ళు చల్లలేదు. ఇంట్లో దీపం పెట్టలేదు.

"సందలడుతూంటే కొంపలో దీపం పెట్టేవాళ్ళు కూడ లేరు?" అని గొణుక్కుంటూ చీకట్లో తడముకంటూ స్విచ్ వేయబోయింది. చీకట్లో కనిపించక ...బిలు మీద పెట్టిన ట్రాన్సిష్టర్ను పడేసింది.

కనకమ్మ వచ్చి నానా రాద్ధాంతం చేసింది. ఇకప్ప ...ంచి మధ్యాహ్నం మ్యాట్నీ సిన్మా కెళ్ళినా, ...జారుకెళ్ళినా, వనజవాళ్ళింటికెళ్ళినా రావులమ్మను ...యట పెట్టి యింటికి తాళం వేసుకుపోతూంది. కోడలు ...తిరి వచ్చే వరకు ఆమె వరండాలో ఒక్కతే ...క్కుబిక్కుమంటూ కూర్చుంటుంది. తనతో ...ట్లాడే వాళ్ళుగాని, పల్కరించేవాళ్ళుగాని వుండరు. ...లో తాను గొణుక్కుంటూ వుంటుంది. మరీ ...చకపోతే ప్రక్క పోర్షన్‌లోకి వెళ్ళి కూర్చుంటుంది. ...లతితో కష్టం సుఖం చెప్పుకుంటుంది.

కనకమ్మ వేషభాషలు మార్చేసింది. పోలిష్టరు ...లూ. బర్మా ముడులూ, తలలో పూలూ, కాళ్ళకు చెప్పులూ — మనిషి ఫ్యాషన్‌గా తయారవుతుంది. ...శాలకూ, బజార్లకూ రిక్షాలు ఎక్కి తిరుగుతూ వుంటుంది.

ఆమెను చూపించి మూర్తి "ఆ రోజు మోటు మనిషి అని, ఎగతాళి చేసావుగా. ఇప్పుడు చూడు; నీ కంటే ఆమే నీట్‌గా వుంటుంది?" అంటాడు భార్యతో.

మాలతి మూతి ముడుచుకుంటుంది.

* * *

ఈ మధ్య రావులమ్మకు, వంట్లో బాగుండటం లేదు. వైద్యం చేయిస్తోన్నారు కానీ గుణం కనిపించటంలేదు.

"అయ్యా కాంతయ్యా? నన్ను మనూరికి తీసికెళ్ళరా! ఏ గడ్డమీద పుట్టానో ఆ గడ్డమీదే నా ప్రాణం పోనియ్యరా అయ్యా? నన్నా మట్టిలోనే కల్సిపోనీయరా!" అని పోరుపెట్టుతూంది.

రోజంతా తనలో తాను వూరికే ఏదేదో గొణుక్కుంటూ వుంది. ఆమెకీ మధ్య రాత్రుళ్ళు వూరికే కలలు వస్తోన్నాయి. కలలో వాళ్ళ మామిడితోట కనిపిస్తోంది. ఆ తోటలో — పెద్ద రసాలూ, చిన్న రసాలూ, నల్లరసాలూ, హిమాం పసందలూ, మల్‌గుబాలూ, ఎలమందల తియ్యమామిళ్ళూ, జీడిమామిళ్ళూ, ఇలా ఎన్నో రకాల చెట్లు. కలలో ఆ చెట్లన్నీ విరగబూసి కనిపిస్తోన్నాయి. గుత్తులు గుత్తులు పువ్వులు— ఆకాశంలోని నక్షత్రాలన్నీ చెట్లమీదకు వాలినట్లు; తోటంతా తెల్లపూల చీరలూ ఆరేసినట్లు; చిన్నపిల్లలు నవ్వినట్లు; మామిడిపూల కమ్మటి వగరు వాసన. ఆ వాసనకి మనస్సంతా పులకించిపోతూంది... మళ్ళీ అంతలోకే ఆ చెట్లనిండా గుత్తుల గుత్తుల మామిడికాయలు కనిపిస్తోన్నాయి. మామిడికాయల బరువుకి కొమ్మలు వంగిపోతున్నాయి.

ఆ మామిడితోటంటే ముసలయ్యకు (ఆమె భర్తకు) ఎంతో ప్రాణం. ఆ తోటను తన చేతులమీదుగా పెంచాడు. అంట్లు వేసిన దగ్గర్నుంచి తెల్లవారుఝామునే తోటకెళ్ళి కావిడితో నీళ్ళు మోసి పోసేవాడు. మోసి మోసి ముసలయ్య భుజం కాయలు కాశాయి.

మొత్తం తొంభై అంట్లు. మామిడి అంట్లును చిన్న పిల్లల్ని పెంచినట్లు పెంచాడు. చాలాకాలం వరకు వాళ్ళకు పిల్లలు లేరు. అప్పటికింకా కాంతయ్య పుట్టలేదు. 'మనకి పిల్లల్లేరని ఎవరన్నారే పిచ్చమొగమా? ఈ సెట్లను ఇంతప్పట్నుంచీ నీళ్ళు పోసి సాకుతున్నాం. ఈ సెట్లన్నీ మన పిల్లలు కావంటే? మనకు మొత్తం తొంభై మంది పిల్లలు?' అనేవాడు.

ముసలయ్యకా మామిడితోటంటే అంత ప్రాణం. అందుకే ఆయన చనిపోయాక ఆయన కోర్కె మేరకు ఆయన్ని ఆ తోటలోనే మట్టి చేశారు. పెద్ద సమాధి కూడ కట్టించారు.

ఇలా కల వచ్చిన తెల్లారి కొడుకుని పట్టుకుంటుంది. తనని వాళ్ళూరికి తీసికెళ్ళిపొమ్మని బతిమాలుతుంది...

"మనూర్లో మనింటిలో నా ప్రాణం తృప్తిగా పోనియ్యరా కాంతయ్యా! నన్ను మన మామిడితోటలో మీ నాన్న సమాధి ప్రక్కనే పెట్టండి? నీ కోసం ఎంతో కష్టపడ్డారా కాలం వరకు మాకు పిల్లలు పుట్టకపోతే కనిపించిన చెట్టుకు పుట్టకు మొక్కా. కనిపించని ఆ దేముడికి మొక్కా. నోములు నోశా. వతాలు చేశా. కాకానిగుళ్ళో నిదర్లు సేశా. ఎన్నాళ్ళికో ఆ దేముడు నా మొరాలకించాడు. నీవు లేకలేక పుట్టావు. నిన్నెంతో అత్తారు బతంగా పెంచా...

తల్లి మాటలకు అడ్డు వచ్చి "నీయమ్మ నీవు పుట్టైత్తుకోమంటె పురోత్తరం ఎత్తుకుంటావు కందా?" అని విసుక్కునేవాడు.

".... అరే అయ్యా కాంతయ్యా? నిన్నెప్పుడూ నోరు తెర్చి! 'అరేయ్ నా కిది కావాలిరా?' అని ఏదీ అడగలేదురా! నా ఆఖరి కోర్కె ఈ ఒక్క కోర్కె తీర్చరా! నన్ను మనిటికి తీసుకుపో — నేను సచ్చాక నన్నుమన తోటలో మా ముసలయ్య ప్రక్కన పెట్టండి!" అని కొడుకు చేతులు పట్టుకుని ఏడుస్తుంది.


ఆ ముసలమ్మ ఆవేదనా, బాధా చూస్తోంటే మూర్తికి మనస్సు తరుక్కుపోయేది.

"మామ్మగారు అంత ఇదయిపోతుంది. పోనీ, ఆమెని మీ వూరికి పంపించేయకూడదండీ?" అని మూర్తి అన్నాడు.

కాంతయ్య, "ఎక్కడ కుదుర్తుంది మాట్టారు?" అన్నాడు.

మూర్తి మనస్సంతా ఆమె పట్ల జాలితో నిండిపోయింది.

**ఆవిడ**



రావులమ్మ ఇంకో రోజు ఇంకో రకమైన కల... తను చనిపోయిందంట. అయినా తన కంతా తెలుస్తూనే వుంది. తన పాడి ముందు వెళ్ళుతుంటే, "రావులమ్మ మామ్మ చనిపోయింది" అంటూ వూళ్ళో వున్న ఆడామగా, ముసలీ ముతకా, పిల్లా జెల్లా అంతా వెనకాలే వస్తోన్నారు. తన పాడి వెనకాల వూరు వూరంతా కదలి వస్తోంది... పూలూ కుంకుమా చల్లుతున్నారు... తప్పెట్లు మోగుతున్నాయి.

తన పాడిని మామిడితోటలో తన ముసలయ్య సమాధి ప్రక్కన దింపగానే, 'రావే రావులమ్మా? నీ కోసమే ఇన్నేళ్ళుగా ఎదురుచూస్తోన్నా?' అని ముసలయ్య గొంతు వినిపిస్తోంది — మనిషి కనిపించటం లేదు. కాని మాట మాత్రం వినిపిస్తోంది... మళ్ళీ అంతలోకే రెండు సమాధులు ప్రక్క ప్రక్కన కనిపించాయి. అందులో ఒకటి ముసలయ్యది. రెండోది తనది. రెండు సమాధుల మీద దీపాలు వెలుగుతున్నాయి. పూల దండలున్నాయి. ఆ సమాధుల్లోంచి తనూ ముసలయ్యా వూసులాడుకుంటు న్నారు...

ప్రతిరోజూ ఇవే కలలు. రకరకాలుగా మార్చి మార్చి వస్తోన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా తన మనస్సు పొరల్లో దాచుకున్న చిరకాల వాంఛితాలు ఈ విధంగా కలల రూపంలో కనిపిస్తోన్నాయి. రావులమ్మ పగలంతా ఆ కలలనే మననం చేసుకుంటూ తనలో తాను ఏదేదో గొణుక్కుంటూ వుంటుంది.

— ఆరోజు మధ్యాహ్నం రావులమ్మ మాగన్నుగా నిద్రపోతూంది.

ఇంతలో ఎవరో తట్టిలేపినట్లు గబుక్కున మెలకువ వచ్చింది. కళ్ళు తెరచి చూస్తే ఎవరూ లేరు. తన కోడలూ. వనజా మాట్లాడుకుంటున్న మాటలు లోపల గదిలోంచి వినిపిస్తోన్నాయి.

"... ఈ మధ్యే మా మావిడితోట కూడా అమ్మేశాడు. ముసలమ్మకు తెలుస్తే నానా గొడవా చేస్తుందని ఈ విషయం రహస్యంగా వుంచాం. ఎక్కడి డబ్బూ ఈ లారీ కోసం చేసిన అప్పుకే సరిపోతూందని కబుర్లు సెప్పుతూంటే, నాకేం తెలుసు. నిజమే అనుకన్నా? ఇట్టా తాగుడుకీ, ముండలకీ తగలేస్తోన్నాడని నీవు సెప్పేదాకా నాకు తెలియదు..." కనకమ్మ దిగులుగా అంటూంది..

ఆ మాట వినేసరికి రావులమ్మకు జీవనాడులన్నీ కృంగిపోయాయి. గుండెల్లో గునపాలు దిగేసినట్లనిపించింది. ఆవేశం ముంచుకు వచ్చింది. కోపంతో గజగజా వణికిపోయింది...

తనూ, తన ముసలయ్యా నీళ్ళు మోసి పోసి, కళ్ళల్లో పెట్టుకుని పెంచిన మామిడితోట నమ్మేశారు? తన ముసలయ్యను సమాధి చేసిన తోట నమ్మేశారు; తన కోసం తన ముసలయ్య ఎదురుచూస్తూ వున్న తోట నమ్మేసారు? తను చనిపోయాక ఏ తోట మట్టిలో కలిసిపోవాలని ఇన్నేళ్ళుగా కోరుకున్నదో ఈనాడు ఆ తోట లేకుండా చేశారు? వీళ్ళకేం పోయే రోగం వచ్చింది!

మంచంలోంచి ఛివ్వున లేచి, "ఎవర్ని అడిగి అమ్మేరే నా తోటని" అని దులిపేద్దామనుకుంది; కాని లేవలేకపోయింది.

"ఒసేయ్ కనకం, మీకిదేం రోగమే?" అని అరుద్దాం అనుకుంది; కాని అరవలేకపోయింది.

ఎంత ప్రయత్నించినా మంచంలోంచి లేవలేకపోయింది. కాలూ చెయ్యి కదపలేకపోయింది. నోరు మెదపలేకపోయింది. కన్నీరు మాత్రం కార్చింది.

రావులమ్మకు పక్షవాతం వచ్చింది. కాలూ చెయ్యి పడిపోయాయి. నోరూ పడిపోయింది.

—ఒక రాత్రికాడ రావులమ్మ ప్రాణాలు కూడా పోయాయి — తన ముసలయ్యను వెతుక్కుంటూ.

రావులమ్మ పాడి వెంట వూరంతా కదలి రాలేదు. మోయటానికి నల్గురు మనుషులు దొరకటం కష్టమయిపోయింది ఆ టౌన్లో. తీరా పాడిని దగ్గర్లో వున్న స్మశానానికి తీసికెళ్ళితే అక్కడ దహనం చెయ్యటానికి వీల్లేదన్నారు. ఆ స్థలాన్ని ముస్సిపల్ పార్కుకు కేటాయించారంట. అదీ ఏదో కోర్టు గొడవల్లో వుందంట. ఎక్కడో ఇంకో స్మశానం వుంది. అక్కడికి తీసికెళ్ళండి అన్నారు.




మీ కారుకు
ఎల్‌జీ పవర్ బ్రేక్?
ELGI
అమర్చుకున్నారా
లేకపోతే ఇవాళ్ళే
అమర్చుకోండి.

చురుకైన, వేగవంతమైన ఈనాటి ప్రపంచంలో మెలకువగా, జాగ్రత్తగా డ్రైవింగ్ చెయ్యడం అత్యవసరం. ఎల్‌జీ పవర్ బ్రేకులతో మీరెంతో ఆత్మ విశ్వాసంతో, ఖచ్చితంగా, సురక్షితంగా డ్రైవ్ చెయ్యగలరు. నమ్మకమైన ఆ డ్రైవింగ్‌తో మీకెంతో భద్రత మరి!

* ఈ బ్రేకులు మేనిఫోల్డ్ వాక్యూమ్ నుంచి శక్తిని సమకూర్చుకుంటాయి.
* మోటారు వాహనం తక్షణం ఆగుతుంది, సాఫీగా, సురక్షితంగా, అదుపు చెయ్యగల పరిమితుల్లో ఆగుతుంది.
* బ్రేక్ పెడల్ మీద తక్కువ వత్తిడితో నొక్కితే చాలు.
* దృఢమైనవి, బలమైనవి కావడం వల్ల, ఎటువంటి రోడ్లమీదైనా, ఎటువంటి ఆటుపోట్లకైనా తట్టుకుంటాయి.
* పెట్రోలుతో నడిచే అన్ని వాహనాలకూ అనువైనవి.

అంతేకాదు
★ మీ కారు ఇంజను నుంచి అదనపు శక్తి ఖర్చు కాదు.
★ డ్రైవింగ్‌లో అదనపు శారీరక శ్రమా, వత్తిడీ ఉండవు.

ఎల్‌జీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్,
ఇండియా హౌస్, ట్రిచీ రోడ్, కోయంబత్తూర్-641 018.
ELGI అదనపు ఖర్చు లేకుండా అదనపు భద్రత కోసం ఎల్‌జీ పవర్ బ్రేకులు.
VSK/EE 1140